# అభిషిక్తుడు

మెస్సీయ అనే హెబ్రీ పదానికి అభిషిక్తుడు అని అర్థం. దేవుణ్ణి ఆయన ప్రజలను సేవించేందుకు ఆయన ఏర్పరచుకున్న వ్యక్తి తలపై తైలం (ఒలీవనూనె) పోసే ఆచారాన్ని అభిషేకించడ మంటారు. ఉదా: యాజకులను (1దిన 29:22). ప్రవక్తలను (యెషయా 61:1, 3) ఈ విధంగా అభిషేకించడం కద్దు). బబులోను చెరనుంచి యూదులు తిరిగి స్వదేశం వెళ్ళేలా అనుమతించిన పారసీకరాజైన కొరెమను కూడ దేవుడు అభిషేకించిన వ్యక్తి అని పిలిచారు (యెషయా 45:1).

యూదు లేఖానల్లో పలు సందర్భాల్లో రాజును కూడ అభిషిక్తుడని పిలిచారు (1సమూ 10:1:16:1,13) 'రాజు' అభిషిక్తుడని (కీర్తన 2:3) దేవుని కుమారుడని (కీర్తన 2:7). భూమి మీద దేవుని నీతిని ఆయన సమాధానాన్ని స్థాపించేవాడని అనేక కీర్తనలు శ్లాఘిస్తున్నాయి. 18:34-48:72:1-3 వివరణలు చూడండి. అంటే అన్యాయానికి గురైనవారిని మరీ ముఖ్యంగా బీద లను విడిపించడమని అర్థం (కీర్తన 9:8,9 చూడండి).

దావీదు వంశంలోని వ్యక్తి ఇశ్రాయేలును ఎల్లప్పుడూ పరిపాలిస్తాడని దేవుడు దావీదుతో చేసిన వాగ్దానం వుంది (కీర్తన 89:4). అయితే, క్రీ.పూ.586లో యెరూషలేం ధ్వంసమై ప్రజ లు చెరలోనికి పోయినప్పుడు దావీదు రాజ్యం ముగింపుకు వచ్చింది (కీర్తన 89:38-45). చెర అనంతరం, దావీదు వంశం తిరిగి రాజ్యాధికారాన్ని చేబడుతుందని కొందరు ప్రజలు ఎదురుచూశారు. అయితే, దేవుని ప్రజలందరూ కూడ రాజు కున్న బాధ్యతను నెరవేర్చాలని అభిప్రాయబడేవారు కూడ వున్నారు.

అనేక వందల సంవత్సరాల తర్వాత యేసే క్రీస్తని (అభిషిక్తుడని తొలితరం క్రైస్తవులు తమ నమ్మకాన్ని వ్యక్తీకరించిన కాలంల సహితం ఈ అంశం చర్చనీయాంశంగానే వుంది. బీదల ను విడిపిస్తూ వారికి సమాధానాన్ని అనుగ్రహిస్తూ ప్రజలందరినీ దేవుని రాజ్యంలోనికి ఆహ్వా నించిన యేసులో తొలి క్రైస్తవులు అభిషిక్తుణ్ణి చూచారు. మార్కు సువార్త రచయిత కీర్తన 2 లో కన్పించే రెండు పేర్లను యేసుకు వుపయోగించాడు. ఈ పేర్లు: అభిషిక్తుడు (క్రీస్తు) కుమారుడు (మార్కు 1:1: కీర్తన 2:2,7 చూడండి). మత్తయి సువార్త యేసు దావీదు వంశ స్థుడని తెలియజేస్తూ ఆయనను దావీదు వంశావళిలో చేర్చింది (మత్తయి 1:1). యేసును క్రీస్తు (అభిషిక్తుడు) అని పిలిచారు (మార్కు 8:19:14:61,62). యేసే క్రీస్తని (అభిషిక్తుడని) ఒప్పుకోవడం తొలి క్రైస్తవులను వారి సమకాలీనులైన యూదుల నుంచి వేరు చేసింది (యెహోను 9:22,23:1 యెహోను 2:22).